ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 173 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 1 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు

## సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### జెండా ఎగురవేసిన మొనగాడికి మంత్రి పదవి

- గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం
- భవిష్యత్తులో మంత్రివర్గంలోకి తీసుకుంటా..
- సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా
- తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లతో రాజకీయ లబ్ది
- కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకున్నారు
- సిరిసిల్ల ప్రజాపాలన బహిరంగ సభలో సీఎం





**సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

గజ్వేల్ గడీ కూల్చినట్లే ఈసారి సిరిసిల్ల గడీని నేలమట్టం చేద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గరుడ పక్షి దెబ్బ కాకి పిల్లకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా హోటళ్లలో ప్లేట్లు కడిగిన వ్యక్తికి తన విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా స్పందించారు. ఫామ్‌హౌస్‌లలో నిద్రపోయిన వారికి తన గురించి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్ల పాలనలోనే సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఏమీ చేయకుండా టీవీ ఛానళ్లు, పత్రికలు, ఫామ్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లు మాత్రమే సంపాదించుకున్నారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని

..మిగతా 2లో



## బీఆర్ఎస్-బీజేపీ మధ్య

# పొత్తు ఉండబోదు

### మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

### నేను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదు

### రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే .

..మిగతా 2లో

# ఫార్మ్ 6 ఉపసంహారణ

### ఎస్ ఐ ఆర్ ముగిసిన ప్రాంతాల్లో అమలు

### తల్లితండ్రులు, తాతాల పేర్లు అవసరం లేదు... కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**



కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓటర్లకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో ఫారం-6 ఆన్‌లైన్ దరఖాస్తుల నుంచి 'ఎస్ ఐ ఆర్ డిక్లరేషన్'ను ఉపసంహరించుకుంది. ఇప్పటికే సర్ ప్రక్రియ పూర్తైన రాష్ట్రాల్లో ఓటర్లుగా తమ పేరును కొత్తగా నమోదు చేసుకోదలిచిన వారు సాధారణ ఫారం-6ను సమర్పించాలని ఈసీ పేర్కొంది. మునుపటి సర్ ప్రక్రియలోని తల్లిదండ్రులు, తాతల వివరాలను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో, తల్లిదండ్రుల పాత డేటాతో సంబంధం లేకుండా ఇకపై కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం యువతకు లభించింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొనసాగుతున్న ప్రాంతాల్లో మాత్రం కొత్తగా పేర్ల నమోదు కోసం యువ ఓటర్లు తమ తల్లిదండ్రులకు సంబంధించి మునుపటి సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే, అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే యువ ఓటర్లు ఈ వివరాలను ఇవ్వాల్సి ఉంటుందని ఈసీ స్పష్టత ఇచ్చింది. సర్ ప్రక్రియలో ఓటుకు దూరమైన వారు కూడా ఇదే అదనపు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఫారం-6 లో ఎలాంటి మార్పులు చేయలేదని వివరించింది.

**అసలేమిటీ వివాదం**

ఫారం-6లో మార్పుల విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఫారం-6 ద్వారా కొత్తగా ఓటర్లుగా నమోదు కాదలిచిన వారు మునుపటి సర్ ప్రక్రియలోని తమ తల్లిదండ్రుల వివరాలను కూడా జత చేయాలని ఈసీ కోరడంపై ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషి అభ్యంతరాలు చెప్పినట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960కి మార్పులు చేయకుండా ఫారం-6లోమార్పులు సాధ్యం కాదని ఈసీలు పేర్కొన్నట్టు సమాచారం. అయితే, ఫారం-6లో కొత్తగా ఎలాంటి మార్పులు చేయలేదని ఈసీ ఆ తరువాత ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పినట్టు పేర్కొంది. ఏకాభిప్రాయంతోనే ఈ నిబంధన రూపొందించినట్టు తెలిపింది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్ కూడా అవసరం లేదని తాజాగా తెలిపింది.

## ఈసీపై దేశవ్యాప్త ఆందోళనలకు

# ఇండి కూటమి పిలుపు

### నేటి నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

### అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన.. కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది

..మిగతా 2లో

# కనీస మద్దతు ధర పెంపు

### కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**



కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా రబీ పంటలకు సంబంధించి 2027-28 సీజన్‌కు మద్దతు ధరను నిర్ణయించింది. గోధుమలు, బార్లీ (జౌ), శనగలు, ఆవాలు, పొద్దుతిరుగుడు (కుసుమ), మసూర్ (కందులు/చిరుధాన్యాల రకం) పంటల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమలపై క్వింటాలుకు రూ.25 పెంచారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరలో అత్యధికంగా కుసుమ పంటకు క్వింటాలుకు

..మిగతా 3లో

# 22ఏలో మరిన్ని రకాల ఆస్తుల రిజిస్ట్రేషన్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. నిషేధిత ఆస్తుల జాబితాపై పునఃపరిశీలన

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**



22ఏలోని నిషేధిత జాబితా పరిధిలో ఉన్న పలు రకాల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం మరింత ఉపశమనం కల్పించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు పొందిన లేదా కోర్టు తీర్పులు ఉన్న ఆస్తులను సెక్షన్ 22ఏ పరిమితి నుంచి మినహాయించి రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తున్న విధానాన్నే, ఇప్పుడు సెక్షన్ 22ఏ(1)బి కింద ఉన్న ఆస్తులకు కూడా వర్తింపజేయాలని సర్కార్? నిర్ణయించింది. ఈ మేరకు స్టాంప్స్,

..మిగతా 2లో

# వేసవి నీటి సరఫరాపై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి: ఎండీ అశోక్ రెడ్డి

**సింగూరు--మంజీరా ఆధారిత ప్రాంతాలకు ప్రత్యామ్నాయ జలవనరులతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్రణాళిక**

**పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌కు 15 రోజుల్లో లైన్‌మెన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం**

**పనిచేయని బోర్‌వెల్స్‌లో అత్యవసర అవసరాలకు ఉపయోగపడే వాటికి ప్రాధాన్య మరమ్మతులు**

**నీటి వృథా నియంత్రణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**ఎస్టీపీల వద్ద ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను విస్తరించాలి**

**ప్రైవేట్ ఎస్టీపీల సర్వే చేపట్టి 15 రోజుల్లో ట్రీటెడ్ వాటర్ లభ్యత మ్యాపింగ్ పూర్తి చేయాలి**





**హైదరాబాద్, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం)**

రానున్న వేసవిలో నగర తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుత జలవనరులు, ప్రాంతాలవారీ నీటి డిమాండ్, పంపిణీ వ్యవస్థ, ప్రత్యామ్నాయ వనరులను సమగ్రంగా విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేయగల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగూరు--మంజీరా జలవనరులపై ఆధారపడిన ప్రాంతాల్లో సరఫరాపై ప్రభావం పడకుండా ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

వేసవి నీటి సరఫరా సన్నద్ధత, సింగూరు--మంజీరా కాంటింజెన్సీ ప్లాన్, పవర్ బోర్‌వెల్స్ పునరుద్ధరణ, ఫిల్లింగ్ స్టేషన్ల అవసరాలు, నెట్‌వర్క్ కనెక్టివిటీ, పారిశ్రామిక- బల్క్ నీటి సరఫరా, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం తదితర అంశాలపై బుధవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి అయన ఉన్నతస్థాయి ఎండీ సమీక్ష నిర్వహించారు.

**సింగూరు- మంజీరా ప్రాంతాలకు ప్రత్యేక కార్యాచరణ :**

సింగూరు- మంజీరా జలవనరులపై ఆధారపడిన ప్రాంతాలను గుర్తించి, అత్యవసర పరిస్థితుల్లో ఆయా ప్రాంతాలకు ఏ ప్రత్యామ్నాయ వనరు నుంచి, ఏ మార్గంలో, ఎంత పరిమాణంలో నీటిని అందించవచ్చనే వివరాలతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్లాన్ సిద్ధం చేయాలని ఎండీ ఆదేశించారు.ప్రత్యామ్నాయ సరఫరాకు అవసరమైన ఇంటర్‌కనెక్షన్లు, జంక్షన్లు, వాల్వ్ ఆపరేషన్లు, పైప్‌లైన్ అనుసంధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. వేసవిలో అధిక డిమాండ్ ఉండే ప్రాంతాలు, చివరి ప్రాంతాలు, తక్కువ ఒత్తిడితో నీరు అందుతున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట కొత్త పైప్‌లైన్లు, నెట్‌వర్క్ బలోపేత పనులకు సాంకేతిక ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.

**నీటి వృథా నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి:**

రానున్న వేసవిలో పెరిగే నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, నీటి వృథాను నియంత్రించడాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని ఎండీ అధికారులను ఆదేశించారు. జలమండలి సరఫరా చేస్తున్న తాగునీటిని అనవసరంగా వృథా చేయడం, గృహేతర అవసరాలకు దుర్వినియోగం చేయడం వంటి వాటిని క్షేత్రస్థాయిలో గుర్తించి నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా నీటిని వృథా చేస్తున్నట్లు గుర్తించిన సందర్భాల్లో ముందుగా అవగాహన కల్పించడంతో పాటు, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై అమల్లో ఉన్న నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే సమయంలో, కేవలం నియంత్రణ చర్యలకే పరిమితం కాకుండా నీటి సంరక్షణపై ప్రజల్లో బాధ్యతాయుతమైన వినియోగ సంస్కృతిని పెంపొందించేలా విస్తృత అవగాహన కార్యక్రమాన్ని రూపొందించాలని ఎండీ ఆదేశించారు. వేసవిలో నీటి డిమాండ్, అందుబాటులో ఉన్న జలవనరులు, నీటి వృథా వల్ల సరఫరా వ్యవస్థపై పడే ప్రభావం, ప్రతి కుటుంబం పాటించాల్సిన నీటి పొదుపు పద్ధతులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ఇందుకోసం మీడియా, సామాజిక మాధ్యమాలు, క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాలు తదితర వేదికలను సమర్థంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.నీటి సంరక్షణ కార్యక్రమానికి మరింత విస్తృత ప్రజా భాగస్వామ్యం కల్పించే దిశగా ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజలకు నీటి పొదుపు, బాధ్యతాయుత వినియోగంపై సందేశం అందించేలా ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ, ప్రచార ప్రణాళిక, ప్రజలకు చేరవేయాల్సిన ముఖ్య సందేశాలతో సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.

నీటి వృథాను అరికట్టడం, అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సమర్థంగా వినియోగించడం, ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను విస్తృత ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎండీ స్పష్టం చేశారు.

**ఫిల్లింగ్ స్టేషన్లను అవసరాలకు అనుగుణంగా విస్తరించాలి:**

ప్రస్తుతం ఉన్న ఫిల్లింగ్ స్టేషన్ల సామర్థ్యం, ట్యాంకర్ల రాకపోకలు, రోజువారీ డిమాండ్, వేసవిలో పెరిగే అవసరాలను సమీక్షించి, అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు అవసరమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఎండీ ఆదేశించారు. ట్యాంకర్లు అనవసరంగా ఎక్కువ దూరం ప్రయాణించకుండా, నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు సమీపంలో ఫిల్లింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఫిల్లింగ్ పాయింట్లను హేతుబద్ధీకరించాలని సూచించారు.

కొత్త ఫిల్లింగ్ స్టేషన్లకు స్థలం, నీటి వనరు, మౌలిక సదుపాయాలు, అవసరమైన వ్యయం, అమలు గడువులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

**పవర్ బోర్‌వెల్స్‌కు స్పష్టమైన నిర్వహణ బాధ్యత:**

ప్రస్తుతం పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌లో ఒక్కోదానికి 15 రోజుల్లోగా ఒక లైన్‌మెన్‌ను ఇన్‌ఛార్జ్‌గా నియమించాలని ఎండీ ఆదేశించారు. బోర్‌వెల్ ప్రదేశం, డివిజన్, ఇన్‌ఛార్జ్ వివరాలు, నీటి లభ్యత, ఆపరేటింగ్ సమయం, సరఫరా చేసే ప్రాంతం తదితర సమాచారంతో కేంద్రీకృత ఆన్‌లైన్ డేటాబేస్ రూపొందించాలని సూచించారు.ప్రతి బోర్‌వెల్‌కు అవసరాన్ని బట్టి ఆపరేషనల్ క్యాలెండర్ రూపొందించాలని, సాధారణ నీటి సరఫరా అందుబాటులో ఉన్నప్పుడు అనవసరంగా వినియోగించకుండా కాంటింజెన్సీ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. వీటి నిర్వహణ, పనితీరును సంబంధిత డీజీఎంలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పనిచేయని పవర్ బోర్‌వెల్స్‌లో వేసవి అవసరాలకు వాస్తవంగా ఉపయోగపడే వాటిని ప్రాంతాలవారీగా గుర్తించి, ప్రాధాన్య క్రమంలో పునరుద్ధరించాలని సూచించారు. ప్రత్యామ్నాయ జలవనరులు లేని, సరఫరా అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న, అధిక కనెక్షన్లు కలిగిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చి, మరమ్మతులు, నెట్‌వర్క్ కనెక్టివిటీ, అంచనా వ్యయం, పూర్తి గడువులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్‌ను గృహేతర అవసరాలకు మళ్లించాలి:

తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన మురుగునీటిని ల్యాండ్‌స్కేపింగ్, పార్కులు, నిర్మాణ రంగం, సెంట్రల్ మీడియన్లు తదితర గృహేతర అవసరాలకు గరిష్ఠ స్థాయిలో వినియోగించాలని ఎండీ ఆదేశించారు.జలమండలి నిర్వహిస్తున్న ఎస్టీపీల వద్ద సాంకేతికంగా సాధ్యమైనచోట ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి, అవసరాలకు అనుగుణంగా విస్తరించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ట్రీటెడ్ వాటర్ ఎక్కడ అందుబాటులో ఉంది, సమీపంలో ఎక్కడ గృహేతర డిమాండ్ ఉంది, ఎంత పరిమాణం అవసరం, ట్యాంకర్ లేదా పైప్‌లైన్ ద్వారా ఎలా సరఫరా చేయవచ్చనే అంశాలతో సోర్స్--డిమాండ్ మ్యాపింగ్ చేపట్టాలని ఆదేశించారు.

**ప్రైవేట్ ఎస్టీపీలను కూడ ట్రీటెడ్ వాటర్ వనరులుగా మ్యాపింగ్ చేయాలి:**

జలమండలి ఎస్టీపీలతో పాటు నగరంలోని ప్రైవేట్ ఎస్టీపీలను కూడా ట్రీటెడ్ వాటర్ వనరులుగా పరిగణించాలని ఎండీ ఆదేశించారు. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, భారీ నివాస--వాణిజ్య ప్రాజెక్టుల్లోని ఎస్టీపీలపై సమగ్ర సర్వే చేపట్టి, వాటి ప్రదేశం, సామర్థ్యం, రోజువారీ ట్రీటెడ్ వాటర్ లభ్యత, నాణ్యత, ప్రస్తుత వినియోగం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.నిర్ణీత గడువులో నమోదు చేసుకోని ప్రైవేట్ ఎస్టీపీల వివరాలను క్షేత్రస్థాయి అధికారులు సేకరించాలని, 15 రోజుల్లో ప్రాంతాలవారీగా సమగ్ర డేటాబేస్ సిద్ధం చేయాలని ఆదేశించారు.మొదటి దశలో ట్రీటెడ్ వాటర్ లభ్యతను మ్యాపింగ్ చేసి, రెండో దశలో సమీపంలోని గృహేతర వినియోగదారులు, డిమాండ్ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. దూరం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, వ్యయాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా సరఫరా, పైప్‌లైన్ అనుసంధానం లేదా ఫిల్లింగ్ పాయింట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఎస్టీపీల ట్రీటెడ్ వాటర్‌ను సమీపంలోని పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్, సెంట్రల్ మీడియన్లు, ఓఆర్‌ఆర్ పరిసర గృహేతర అవసరాలకు వినియోగించే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్ మౌలిక సదుపాయాలు మంచినీటి సరఫరా వ్యవస్థతో కలవకుండా ప్రత్యేక గుర్తింపు, స్పష్టమైన విభజన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**పారిశ్రామిక, బల్క్ సరఫరాపై ప్రభావాన్ని అంచనా వేయాలి:**

పారిశ్రామిక, బల్క్ వినియోగదారులకు ప్రస్తుతం అందిస్తున్న నీటి పరిమాణం, సరఫరా విధానం, సంబంధిత జలవనరులను సమీక్షించాలని ఎండీ ఆదేశించారు. సింగూరు--మంజీరా కాంటింజెన్సీ అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే ఆయా సరఫరాలపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.

**ప్రతిపాదనలు క్షేత్రస్థాయిలో అమలు చేయగలిగేలా ఉండాలి:**

వేసవి సన్నద్ధతకు సంబంధించిన ప్రణాళికలు కేవలం ప్రతిపాదనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయగల స్పష్టమైన కార్యాచరణతో ఉండాలని ఎండీ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి అంశానికి ప్రస్తుత పరిస్థితి, గుర్తించిన సమస్య, ప్రతిపాదిత పరిష్కారం, చేపట్టాల్సిన పని, అంచనా వ్యయం, అమలు గడువు, బాధ్యత వహించే అధికారుల వివరాలను నిర్దిష్టంగా పొందుపరచాలని ఆదేశించారు.సంబంధిత సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తమ పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిర్దిష్ట లక్ష్యాలు, కాలపరిమితులతో కూడిన ప్రాంతాలవారీ వేసవి కాంటింజెన్సీ కార్యాచరణను సిద్ధం చేసి అమలుకు సన్నద్ధంగా ఉండాలని ఎండీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మల్కాజిగిరి ఈడీ పంకజ, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, సత్యనారాయణ, కిరణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలతో పాటు ట్రాన్స్ మిషన్, ఐటీ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. టెండర్లు వేసి కేవలం కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. చివరకు ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు కొట్టి తిన్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు 'పుట్టింటి సారె' ద్వారా నాణ్యమైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిలవాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముందు దళితులు డప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావ్ అక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్లపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు, ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వంటి అంశాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబం సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా అని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లను రాజకీయంగా ఉపయోగించుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆస్తులపై కూడా ఆయన పలు విమర్శలు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ 2009 నుంచి వరుసగా ఎన్నికవుతున్న విషయాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ఇంతకాలం ప్రాతినిధ్యం వహించినప్పటికీ నియోజకవర్గంలోని నేత కార్మికుల సమస్యలు ఎందుకు పూర్తిగా పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ పొందారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఫామ్‌హౌస్‌లు, ఫారిన్ లైఫ్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణం ఎందుకు పూర్తికాలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు, కమీషన్ల విషయంలో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టింటి సారె పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. సిరిసిల్ల చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం రెండున్నరేళ్ల కాలంలో రూ.1,731 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు కూడా తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.ఇదే.. సిరిసిల్ల సభలో ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా మండలికి పంపాలని ఆయన కోరారు. సిరిసిల్ల నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్‌పై రాజకీయంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడటమే లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలవాల్సి ఉంటున్నారు.

## ఈసీపై దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు

మొదటి పేజీ తరువాయి...

రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవసథలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన ,చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోకసేభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు లోకసేభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సైతం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను వాడుకుంటున్నారని ఆరోపించారు.
ఈ మేరకు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. దేశంలో జీవితకాల సంపూర్ణ చట్టపరమైన రక్షణను అనుభవిస్తున్న ఏకైక పౌరుడు జ్ఞానేష్ కుమార్ అని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు.

# మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

మొదటి పేజీ తరువాయి...

3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు

రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని, అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్ తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోకసేభ స్థానాలను పెంచడంపై మాత్రమే ఎందుకు దృష్టి పెట్టాలని ప్రశ్నించిన ఆయన.. ప్రజలకు ఎమ్మెల్యేలే తొలి స్థాయి ప్రజాప్రతినిధులుగా ఉంటారని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదన్న ఆందోళనను కేటీఆర్ వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్థానాల సంఖ్యను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడంతో పాటు, ప్రాతినిధ్యం విషయంలో అనుపాత విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఈసీపై దేశవ్యాప్త ఆందోళనలకు

# ఇండి కూటమి పిలుపు

మొదటి పేజీ తరువాయి...

పెడుతూ వ్యవసథలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన ,చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోకసేభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

## 22ఏలో మరిన్ని రకాల ఆస్తుల రిజిస్ట్రేషన్

మొదటి పేజీ తరువాయి...

రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం దీనికి సంబంధించిన మెమోను జారీ చేశారు. సెక్షన్ 22ఏకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఇటీవల శాసనసభ సమావేశాల్లో ప్రకటించారు. ఈ క్రమంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్?సీ) పరిధిలోని ఆస్తులు, సింగరేణి భూములతో పాటు ఎల్బీ నగర్ ప్రాంతంలోని ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు సైతం జారీ చేశారు. దీనికి కొనసాగింపుగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ఇతర స్థలాలు, చెరువులు, కుంటలు, కాలువలు, ప్రభుత్వ మిగులు భూముల వంటి తదితర సెక్షన్ 22ఏ(1)బి పరిధిలోకి వచ్చే ఆస్తులపై మరోసారి పరిశీలన చేయనున్నారు. కోర్టు తీర్పులతో పాటు జీహెచ్?ఎంసీ, హెచ్?ఎండీఏ సంస్థలు లేదా ఇతర స్థానిక అధికారుల నుంచి 22ఏ(1)బి ఆస్తులకు సంబంధించి అనుమతులు ఉన్నట్లయితే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్‌కు అర్హత కల్పించనున్నారు.

# సరూర్ నగర్ అసిస్టెంట్ సివిల్ సప్లై కార్యాలయం పరిధిలో 2.57 లక్షల డిజిటల్ ఫుడ్ సేఫ్టీ కార్డులను లబ్దిదారులకు అందజేస్తాం: ఏఎస్ఓ పుల్లయ్య

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం)**

సరూర్నగర్ అసిస్టెంట్ సివిల్ సప్లై కార్యాలయం పరిధిలో 2,57 లక్షల డిజిటల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులను లబ్దిదారులకు దశలవారిగా అందజేయనున్నట్లు అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి పుల్లయ్య తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో స్థానిక రేషన్ దుకాణాలకు చెందిన లబ్దిదారులకు డిజిటల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులను రేషనింగ్ ఇన్స్ పెక్టర్ మహేశ్, రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ విజయ్ బాబు, సాంబరాజు ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అక్టోబరు 1వ తేదీన అత్తాపూర్, రాజేంద్రనగర్ లలో, 3వ తేదీన బుద్వేల్ రైల్వే స్టేషన్, చింతల్మెట్ ప్రాంతాలలో, 5వ తేదీన హైదర్ గూడ, , బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలలో, 6వ తేదీన హైదర్ గూడ, ఉ ప్పర్ పల్లి , బాబుల్ రెడ్డినగర్ బస్తీలలో, 7వ తేదీన ఎం


రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో రేషన్ షాప్ నిర్వాహకులు ప్రేమ్ రాజ్ నుంచి డిజిటల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు ను తీసుకుంటున్న అప్పారెడ్డి గూడెం ఝాన్సీ

ఎం వహాడీ, 8వ తేదీన ఎం ఎం పహాడీ, మైలార్దేవుపల్లి ప్రాంతాలలో, 9వ తేదీన హసన్నగర్-2, శివరాంపల్లి బసీ


లబ్ధిదారులకు డిజిటల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు ను అందచేస్తున్న అధికారులు. చిత్రంలో ఎం శ్రీనివాస్, ఎస్ గంగాధర్ లు

లలో, 12వ తేదీన శివరాంపల్లి, హసన్ నగర్ -2, పద్మశాలిపురం, లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప ప్రాం తాలలో డిజిటల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 13వ తేదీ లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప, 14, 15వ తేదీలలో శాస్త్రీపురం, 16, 17వ తేదీలలో హసన్ నగర్ ప్రాంతాలలో కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



కోర్ఫ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు

# కోర్ఫ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులుగా ఎస్ ఆర్ రజనీకాంత్

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం)**

కోర్ఫ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులుగా కాటేదాన్ శాంతినగర్ కు చెందిన సీనియర్ నేషనల్ ప్లేయర్ ఎస్ ఆర్ రజనీకాంత్ ఎన్నికైనారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లుగా డోమినిక్ సేవియో, కె.జె లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్లుగా జి ఆశీష్, డి విజేం దర్, కె ఆశా మౌనిక, ప్రధాన కార్యదర్శి గా సంతోష్ కుమార్ పాలోజు, కోశాధికారి గా రాహుల్ పర్షాద్, సంయుక్త కార్యదర్శులుగా సయ్యద్ అఫ్జల్, మీనా సాహి, జి సమత, బి శ్రీనివాస్, నేహ జైన్ సురాన, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్ కుమార్, అజయ్ యాదవ్'లు నియమితులైనారు.



ఆరోగ్య పరీక్షలు చేసుకుంటున్న సిబ్బంది

# రాజేంద్రనగర్‌లోని ఐఐఆర్ఆర్‌లో స్వచ్ఛతాహి పక్వాడ

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లో స్వచ్చతాయి పక్వాడ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో బాగంగా బుధవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎం ఆర్ ఎలిజబేత్ మండేల ఈ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిం చుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చిన్న బాబు నాయక్, డాక్టర్ అష్వక్, డాక్టర్ పాపారావు, డాక్టర్ రేవతి లు పాల్గొన్నారు.


స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఐఐఆర్ఆర్ సిబ్బంది



పౌష్టికాహార దినోత్సవాలలో పాల్గొన్న ఐ సీ డీ ఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు

# మైలార్దేవుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాల వారోత్సవాలు

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం) :**

ఆరోగ్య వంతమైన తరం కోసం పోషకాహారమే పునాది అని ఐసీడీఎస్ సూపర్వైజర్లు పద్మజ, కోమల్ లు అన్నారు. శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మైలార్దేవుపల్లి సెక్టార్ దాసరి బస్తీ అంగన్వాడీ సెంటర్ లో బుధవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని గుర్తు చేశారు. అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం గురించి శ్రద్ధ తీసుకోవాలని అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలకు కేవలం అహారం తీసుకోవడమే కాదని, సమతుల్యమైన అహారం తీసుకోవాలని సూచించారు. పప్పులు, ఆకు కూరలు, కూర గాయలు, పండ్లు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుమిత్ర, వకులాదేవి. అనిత, సబిత, రత్న, సహాయకురాలు సునీత తో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హిందు దేవుళ్లను కించపరుస్తు మాట్లాడటం సరికాదు


ఉప్పర్ పల్లి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


హైదర్ గూడ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఊరేగిస్తున్న బీజేపీ నాయకులు

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం)**

హిందు దేవతలపై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తు బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పరపల్లి చౌరస్తా లో సీఎం దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వై.శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి, పి మల్లేష్ యాదవ్, షాబాద విజయ్ కుమార్, మేకల వనితా రెడ్డి లు మాట్లాడుతూ, శ్రీరాముడు ధనవంతుల దేవుడని, శివుడు పేద వాళ్ల దేవుడని ముఖ్యమం త్రి మాట్లాడటం తగదన్నారు. ఈ విదంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హింధువులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ విఠల్, జి బాబురావు, బండారి బాలక్రిష్ణ, మల్లేశ్ చారి, రాజశేఖర్ రెడ్డి, పవన్, రాకేశ్ గౌడ్, సరితారెడ్డి, వెంకటేశ్, స్వప్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రివర్సిటీలో అక్టోబర్ 2వ తేదీన ఘనంగా 157వ మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిధిగా వ్యవసాయ మంత్రి తుమ్మల- ఉపకులపతి అల్దాస్ జానయ్య.**

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం) :**



జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి ని అక్టోబర్ 2 వ తేదీ( శుక్రవారం) న ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉ పకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారని అల్దాస్ జానయ్య తెలిపారు. అదే విధంగా నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు టి. ప్రకాష్ గౌడ్, ఎమ్.ఎల్. సి బి. మహేష్ కుమార్ గౌడ్ లు గౌరవ అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ప్రత్యేక అతిధులు గా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నం వెంకయ్య, జి. నర్సయ్య, గాంధీయన్ స్కాలర్ డాక్టర్ ఏ. రఘుకుమార్ లు కార్యక్రమం లో పాల్గొననున్నారని ఆయన వివరించారు. విద్యార్థులలో గాంధీ సిద్ధాంతలపై అవగాహన కల్పించటమే ప్రధాన ఉద్దేశ్యమని, తదనుగుణంగా మహాత్మా గాంధీ జయంతి రోజున రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాయాలలో నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్ధులకు బహుమతులు అందచేయనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు.


అంగన్వాడీ టీచర్లను సన్మానిస్తున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి

# సేవా రంగంలో పనిచేస్తున్న వారికి సన్మాణం

**రాజేంద్రనగర్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్రమోడి 25 సంవత్సరాల సుదీర్ఘ పాలనకు గుర్తుగా సేవా రంగాలలో పనిచేస్తున్న వారిని గుర్తించి గౌరవించడం జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు వై. శ్రీదర్ అన్నారు. బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పర్పల్లి, ఎర్రబోడ అంగన్వాడీ టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరితారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, పసుపుల సందీప్ ముదిరాజ్, మల్లేశ్చారి, పవన్, రాజశేఖర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


హిందీ మాసోత్సవం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తున్న డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, తదితరులు

# నార్మ్‌లో రాజ్యబాష దినోత్సవాలు

**బుద్వేల్, సెప్టెంబరు 30 (ప్రభాత ఉదయం)**

అభివృద్ధి చెందుతున్న భారత దేశ లక్ష్యాన్ని సాకారం చేయడానికి ఈ- పాలన, కృతిమ మేధస్సు, జ్ఞాన ఆర్థిక వ్యవస్థ వంటి కొత్త రంగాలలో రాజ్యబాష అయిన హిందీని స్వీకరించడం మంచిదని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం దూర విద్య డైరెక్టర్ (హిందీ) సలహాదారు ప్రొఫెసర్ బుషబేవ్ శర్మ అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ (నార్మ్) లో ఈ నెల 14 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిం చిన రాజ్యభాష దినోత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, డాక్టర్ గోపాల్ లాల్, డాక్టర్ సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర పెంపు

మొదటి పేజీ తరువాయి...

₹675 చొప్పున పెంపుదల చేశారు. ఆ తర్వాత రేప్‌సీడ్, ఆవాలకు క్వింటాలుకు ₹413 చొప్పున పెంచారు. మసూర్ పంటకు క్వింటాలుకు ₹390, బార్లీకి (జౌ) క్వింటాలుకు ₹136, శనగలకు క్వింటాలుకు ₹83, గోధుమలకు క్వింటాలుకు 25 చొప్పున పెంచారు. ఢిల్లీ ట్రాఫిక్ నిర్వహణను మెరుగు చేయడం కోసం 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' తీసుకురావాలని కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 1,529 ట్రాఫిక్ సిగ్నల్స్ స్థిరమైన మ్యాన్యువల్ పద్ధతిలో ఉ న్నాయి. అయితే ఐటీఎంఎస్ తర్వాత ఈ సిగ్నల్స్ ట్రాఫిక్ రద్దీకి తగ్గట్లుగా సిగ్నల్ సమయాన్ని అవే అడ్జస్ట్ చేసుకుంటాయి. దీనిని మూడు విడతలలో (ఫేజ్‌లలో) అమలు చేయనున్నామని తెలిపారు. వేర్వేరు కారిడార్లలో వేర్వేరు సమయాల్లో ఈ పద్ధతిని అమలు చేస్తారు. ఇందుకోసం కేంద్రం 1,790 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌తో కలిపి రెన్యూవబుల్ ఎనర్జీ సరఫరా చేయడం కోసం 1.86 లక్షల కోట్ల అంచనాతో కూడిన 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్ ×××' పథకానికి కూడా మోదీ కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'పీఎం ధార' పథకాన్ని తీసుకొచ్చింది. రూ. 1,86,405 కోట్లను ఈ పథకానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.

# నైపుణ్య పోటీల్లో ప్రపంచ వేదికపై మెరిసిన బాలానగర్ బిడ్డ

**భారత్ తరఫున పాల్గొని వెండి పతకం సాధించి మెహరున్నిసా బేగం**

**బాలానగర్ ప్రాంత నాయకులు, మేధావులు ఘన సన్మానం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

ప్రపంచ నైపుణ్య పోటీల్లో భారత్ తరఫున పాల్గొని వెండి పతకం సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, బాలానగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన మెహరున్నిసా బేగంను బాలానగర్ ప్రాంత నాయకులు, మేధావులు ఘనంగా సన్మానించారు. ప్రపంచస్థాయిలో ప్రతిభ చాటుకుని అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిపతాకాన్ని రెపరెపలాడించిన ఆమె విజయాన్ని అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్‌కు చెందిన మహమ్మద్ జావిద్ కుమార్తె మెహరున్నిసా బేగం, సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు చైనాలోని షాంఘైలో నిర్వహించిన 48వ ప్రపంచ నైపుణ్య పోటీలు (వరల్డ్‌స్కిల్స్ షాంఘై--2026)లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి లాజిస్టిక్స్ అండ్ ఫ్రైట్ ఫార్వర్డింగ్ విభాగంలో వెండి పతకం సాధించారు. సుమారు 70 దేశాలు, ప్రాంతాలకు చెందిన 1,400 మంది యువ నైపుణ్య పోటీదారులు 64 విభాగాల్లో పాల్గొన్న ఈ అంతర్జాతీయ పోటీల్లో ఆమె అసాధారణ ప్రతిభ కనబరిచి పతకాన్ని కైవసం చేసుకోవడం విశేషం. ఆయా విభాగాల్లో ప్రతిభ చాటిన మెహరున్నిసా బేగం ప్రపంచస్థాయిలో పతకం సాధించడం పట్ల బాలానగర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు, విజయాలకు అడ్డంకులు కావని మెహరున్నిసా బేగం తన విజయంతో నిరూపించారని కొనియాడారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించడం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బేకరీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆమె తండ్రి మహమ్మద్ జావిద్, తన కుమార్తె ప్రతిభను ప్రోత్సహించి దేశం గర్వించే స్థాయికి తీసుకెళ్లడం అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పట్టుదల, కృషి ఉంటే యువతులు ప్రపంచస్థాయిలోనూ రాణించగలరని ఆమె విజయం చాటిచెప్పిందన్నారు. మెహరున్నిసా బేగం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని బాలానగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని బాలికలు, యువతులు తమలోని నైపుణ్యాలను గుర్తించి వివిధ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతిభావంతులైన పేద యువతకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎల్.ఎస్.రావు, సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్, ఎంఐఎం నాయకుడు మహంకాళి శంకర్, కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మధు గౌడ్, సమంత్ గౌడ్, అక్రం, గోవర్ధన్ రెడ్డి, దివాకర్ తదితరులు పాల్గొని మెహరున్నిసా బేగంకు అభినందనలు తెలిపారు.



షేక్ లియకత్ ను సన్మానించిన రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ కార్యాలయ ఉద్యోగులు

# డిపిఆర్ఓ కార్యాలయం క్లీనర్ షేక్ లియకత్ అలీ పదవి విరమణ

**షేక్ లియకత్ ను సన్మానించిన ఆఫీస్ సిబ్బంది**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ లియకత్ అలీ 33 సంవత్సరాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకొని బుధవారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, శ్రీ షేక్ లియకత్ అలీని కార్యాలయ అధికారి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా సిబ్బంది అభినందించారు.దీర్ఘకాలం పాటు కార్యాలయంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, తన సేవలతో సహచరుల మన్ననలు పొందిన శ్రీ షేక్ లియకత్ అలీకి అధికారులు, సిబ్బంది పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి బాలేశ్వరి, ఏవీఎస్ ప్రసాద్, టైపిస్టు అనిత, ఆఫీస్ సబార్డినేట్ ఫకీర్ చంద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం):**

జ్ఞానాన్ని అందించి జీవితానికి సరైన మార్గాన్ని చూపిస్తారని, విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు ఎంతో విలువైన పాత్ర పోషిస్తారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. కేటిదొడ్డి మండల విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నందిన్నె జెడ్పీహెచ్ఎస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓ దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ అనేది ముగింపు కాదని, కొత్త అధ్యయనానికి, కొత్త అనుభవాలకు నాంది అని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో చూపిన అంకితభావంతోనే ఇకపై కూడా సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ ఛైర్మెన్ కుర్వ హన్మంతు, జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు రంగారెడ్డి, ఉరుకుంద, వెంకటేష్, రాముడు, మహాదేవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కొల్లూరులో ఐదు ఎకరాల్లో మోడల్ మార్కెట్

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా**

**ఆధునిక మార్కెట్ నిర్మాణం:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం):**

తెల్లాపూర్ డివిజన్ కొల్లూరు పరిధిలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఐదు ఎకరాల విస్తీర్ణంలో మోడల్ మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం కొల్లూరు పరిధిలోని సర్వే నంబర్ 203లో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా, వాణిజ్య అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.మార్కెట్ ఏర్పాటుకు సంబంధించిన భూ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన భూమిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ సరస్వతిని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు, వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులతో కూడిన సమగ్ర మార్కెట్‌గా దీనిని తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.కొల్లూరు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, రాములు గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## నందిగామ మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం)**

నందిగామ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె. కిరణ్మయి బుధవారం సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, హాజరు, ప్రీ-స్కూల్ విద్య, కేంద్రం నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ పాఠశాల ను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధనా విధానం, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రోగులకు అందుతున్న సేవలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో, సమర్థవంతంగా అందేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి సూచించారు.



## ఏసీబీ వలలో చిక్కిన మొయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

**రూ.75 వేల లంచం.. ఇద్దరు అధికారుల అరెస్టు**

**మొయినాబాద్, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల వలలో పడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో ఓ వ్యక్తి చేపడుతున్ననిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేల లంచం తీసుకుంటూ మొయినాబాద్ మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. టౌన్ ప్లానింగ్ అధికారి గుండు వాణి, సీనియర్ అసిస్టెంట్ ఎలమోని సుదర్శన్‌ను బుధవారం ఏసీబీ సిటీ రేంజ్-2 అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడి నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు టౌన్ ప్లానింగ్ అధికారి గుండు వాణి రూ.75 వేల లంచం డిమాండ్ చేశారు. ఆమె సూచన మేరకు సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ లంచం నగదును స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.75 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరు అధికారులను నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీలో 'రహస్య' రాజకీయం

**కౌన్సిల్ సమావేశాలకు మీడియాపై ఆంక్షలు!**

**ప్రజా సమస్యల చర్చల్లో పారదర్శకత ఏదీ?**

**చివరి నిమిషంలో సమాచారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 30( ప్రభాత ఉదయం):**

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రజావేదికలు రహస్య కార్యాలయాలుగా మారుతున్నాయా? ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు మున్సిపల్ అభివృద్ధిపై ఏం చర్చిస్తున్నారో ప్రజలకు తెలిసే హక్కు లేదా? గడ్డపోతారం మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే అవుననే సమాధానం వస్తోంది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల నిర్వహణలో స్థానిక యంత్రాంగం అనుసరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది

**పారదర్శకతకు పాతర -- మీడియాకు నో ఎంట్రీ!**

ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా భావించే మీడియాను అధికారిక సమావేశాల నుంచి దూరంగా ఉంచడం ఇక్కడ పరిపాటిగా మారింది. వార్డుల్లోని సమస్యలు, నిధుల వినియోగం, అభివృద్ధి పనులపై కౌన్సిల్ సమావేశాల్లో జరిగే చర్చలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, గడ్డపోతారం మున్సిపల్ సమావేశాలకు విలేకరులను అనుమతించకపోవడం వెనుక ఆంతర్యమేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లోపల జరుగుతున్న వ్యవహారాలు ఎక్కడ బయటకు వస్తాయోనన్న భయంతోనే మీడియాకు తాళం వేస్తున్నారా అనే




అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అనుమతులు లేని నిర్మాణాల గోప్యత కోసమే మీడియాకు నిరాకరణ!!**

అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని నిర్మాణాల విషయం లో గోప్యత పాటించేందుకే అటు అధికారులు,ఇటు కౌన్సిల్ సభ్యులు సమావేశాల్లో విలేఖరులు హాజరు కాకుండా ఉద్దేశపూర్వకంగానే అడ్డుకున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. పారదర్శకతతో జరగాల్సిన సమావేశాలు ఆంతరంగిక సమావేశాలుగా మారిపోవడం వెనుక ఏదో ఆంతర్యం దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అటు అధికారులు, ఇటు కౌన్సిల్ సభ్యులు కలిసిపోయి వ్యవహరిస్తున్న తీరుపై ఏదో గూడుపుఠాణి నడుపుతున్నారనిపించేలా సర్వత్రా సందేహాలకు తావిస్తోంది.

**కేవలం నిమిషాల ముందే సమాచారమా? ఇదెక్కడి విడ్డూరం!**

సమావేశ సమాచారం ఇవ్వడంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు మరింత హాస్యాస్పదంగా మారింది. 11 గంటలకు కౌన్సిల్ సమావేశం ఉంటే, కేవలం 12 నిమిషాల ముందు అంటే ఉదయం 10:48 గంటలకు మీడియాకు సమాచారం చేరవేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇది సమాచారం అందించడమా లేక లాంఛనం ముగించడమా అని స్థానిక జర్నలిస్టులు మండిపడుతున్నారు. అంత తక్కువ సమయంలో విలేకరులు సమావేశానికి చేరుకోవడం అసాధ్యమని తెలిసీ ఇలా వ్యవహరించడం అధికారుల బాధ్యతారాహిత్యాన్ని తేటతెల్లం చేస్తోంది.

**ప్రెస్ నోట్ ఇవ్వరు.. నిలదీస్తే దాటవేత**

సమావేశాలకు అనుమతించకపోయినా, కనీసం భేటీ ముగిసిన తర్వాత తీసుకున్న నిర్ణయాలపై అధికారిక ప్రెస్ నోట్ (విలేకరుల ప్రకటన) విడుదల చేయడంలోనూ మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారు. ఫలితంగా, సమావేశ వివరాలు పూర్తిగా లభించక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారిక సమాచారం లేకపోవడంతో, లోపల జరిగిన పరిణామాలపై బయటకు వచ్చే వ్యక్తిగత అభిప్రాయాలు, అరకొర సమాచారంతో వార్తలు రాయాల్సి వస్తోంది. ఇది వాస్తవాలను వక్రీకరించే ప్రమాదానికి దారితీయడంతో పాటు, భవిష్యత్తులో అధికారులకే ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ప్రజాధనంతో ముడిపడిన అభివృద్ధి పనుల చర్చలను గుట్టుచప్పుడు కాకుండా ముగించాలనుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. ఇప్పటికైనా గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం స్పందించి, తదుపరి కౌన్సిల్ సమావేశాలకు మీడియాను స్వేచ్ఛగా అనుమతించాలి. లేదా సమావేశం ముగిసిన వెంటనే సమగ్రమైన అధికారిక ప్రెస్ నోట్‌ను అందించే బాధ్యతాయుతమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక విలేకరులు, పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు ఆందోళన బాట పట్టేందుకు పాత్రికేయ వర్గాలుసిద్ధమవుతున్నాయి.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం):**

కారుణ్య నియామకం కింద నలుగురికి ఆఫీస్ సబార్డినేట్ పోస్టులపై ఉద్యోగ నియామక ఉత్తర్వులను బుధవారం ఐడీఓసీ కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అందజేశారు. నలుగురు అభ్యర్థుల్లో ముగ్గురికి ఇంటర్మీడియట్ శాఖలో, మరో అభ్యర్థికి విద్యాశాఖలో ఆఫీస్ సబార్డినేట్ పోస్టులో నియమిస్తూ ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన కారుణ్య నియామక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఉద్యోగ జీవితంలో మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏఓ మంజుల, తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ శేషాద్రిణి రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఐపీఎస్, డీసీపీ--2 ఎస్. శేషాద్రిణి రెడ్డి, బుధవారం బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడి నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి విధులు, బాధ్యతలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను స్పష్టంగా తెలుసుకుని, సమన్వయంతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా డీసీపీ సూచించారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడటం, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించి, విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణలో క్రమశిక్షణ, సమయపాలన, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని డీసీపీ శేషాద్రిణి రెడ్డి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.




## అంటరానితనం, కుల వివక్ష చట్టరీత్యా నేరం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం):**

గద్వాల మండలం రేపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి అధ్యక్షతన బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి. కురుమన్న , గద్వాల డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్, రూరల్ ఎస్సై శ్రీకాంత్, సంబంధిత అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి. కురుమన్న మాట్లాడుతూ... గ్రామంలో మతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని, 'రెండు గ్లాసుల విధానం' మరియు దేవుని ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోవడం వంటి వివక్షతలకు తావులేకుండా చూడాలని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల వల్లే నేడు సమాజంలో స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. గ్రామంలో ఇటీవల జరిగిన ఘటన దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్వాలఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ, గ్రామస్తులందరూ చట్టానికి లోబడి జీవించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఏదైనా అన్యాయం లేదా వివక్ష ఎదురైతే నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్ మాట్లాడుతూ, అంటరానితనం, కుల వివక్ష పాటించడం నేరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ దళితులు విద్యా, సామాజిక మరియు ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం కుల, మతాలకతీతంగా అధికారులు, నాయకులు, గ్రామస్తులందరూ కలిసి సమరసతతో సహపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ వార్డెన్లు సుజాత, పద్మ, శ్రీనివాసులు, రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, జిపిఓ, వార్డు సభ్యులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మాజీ సర్పంచులు , గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీ డివిజన్ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీగా పసునూరి రవీందర్ నియామకం

### నియామక పత్రాన్ని అందించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పసునూరి రవీందర్ కి "తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్" ఆల్విన్ కాలనీ డివిజన్--శేరిలింగంపల్లి నియోజకవర్గం జనరల్ సెక్రటరీగా నియామక ఉత్తర్వులు అందాయి. సందర్భంగా "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారి శశిధర్ తో కలిసి "శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆర్కేపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియామక ఉత్తర్వుల లేఖను "ఎమ్మెల్యే" అరికెపూడి గాంధీ చేతుల మీదుగా స్వీకరించిన "పసునూరి రవీందర్" ని ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు. ప్రజలు, కార్మికుల సమస్యలపై మరింత బాధ్యతతో పనిచేస్తూ, పార్టీకి మరింత సేవ చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మరిన్ని బాధ్యతలు, ఉన్నత పదవులు చేపట్టాలని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా పట్వారి శశిధర్ మాట్లాడుతూ పసునూరి రవీందర్‌కు లభించిన ఈ బాధ్యత కార్మిక వర్గానికి మరింత సేవ చేసే అవకాశం అని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగయ్య, శివ చారి, బొర్రా నాగేశ్వర్ రావు, శేఖర్, కిట్టు, బాబ్జి టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.




## భరత్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

### సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకు కాంగ్రెస్ నాయకుల వినతి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్‌నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్, బీ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, తూము వేణు బుధవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను మర్యాదపూర్వకంగా కలిశారు. భరత్‌నగర్ కాలనీలో నిర్వహించిన 'ఒక రోజు -- ఒక వార్డు' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్న సందర్భంగా గుర్తించిన సమస్యలను సైతం నాయకులు మరోసారి ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదలతో పాటు ఓవర్‌హెడ్ ట్యాంకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

**భరత్‌నగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**

భరత్‌నగర్ కాలనీ నుంచి ఎంఎంటీఎస్, మెట్రో రైల్వే స్టేషన్లకు వెళ్లే మార్గాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు ట్రాఫిక్ సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు చేపట్టాలని కోరారు. భరత్‌నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ పి. నాగిరెడ్డి, తూము వేణు కోరారు.




## విద్యుదాఘాతంతో రైతు మృతి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం):**



పొలం పనులకు వెళ్లిన ఓ రైతు విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన గద్వాల మండలం కాకులారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు పాండురంగారావు (60) బుధవారం ఉదయం పొలం పనులకు వెళ్లాడు. ట్రాన్స్ ఫార్మర్ వద్ద మరమ్మతులు చేసేందుకు వెళ్లగా విద్యుత్ ఘాతానికి గురై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, నాయకులు అశోక్ రెడ్డి, గాంజ సాయి, లడ్డు రాజు గద్వాల ఆసుపత్రిలో మృతుని సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు.



## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 10 రోజుల గడువు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం)**

కొందుర్గ్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి సందర్శించి, తహసీల్దార్ , సిబ్బందితో వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి పెండెన్సీ, రీ-సర్వే పనుల పురోగతి, మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు, కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ దరఖాస్తుల స్థితిగతులు, ఎఫ్-లైన్ పిటిషన్ల పరిష్కారంపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ , సిబ్బందిని ఆదేశించారు. సమీక్షించిన అన్ని అంశాల్లో ఉన్న పెండెన్సీలను 10 రోజుల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ప్రతి అంశంపై తీసుకున్న చర్యలు, సాధించిన పురోగతిపై సమగ్ర కంప్లయన్స్ నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గద్వాల జిల్లా జట్టు సిద్ధం

### క్రీడాకారులకు డ్రెస్సులు పంపిణీ చేసిన డీకే స్నిగ్ధ రెడ్డి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రభాత ఉదయం):**

అక్టోబర్ 2 నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే జోగులాంబ గద్వాల జిల్లా బాలుర, బాలికల జట్లకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ పూర్తి సహకారాన్ని అందించింది. ఈ సందర్భంగా బుధవారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు డీకే స్నిగ్ధా రెడ్డి క్రీడాకారులకు అవసరమైన క్రీడా దుస్తులను (స్పోర్ట్స్ కిట్స్) అందజేశారు. ఈ సందర్భంగా డీకే స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సహించడానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొంది, రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నర్సింహ, ట్రెజరర్ చందు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. రవి, ఈసీ మెంబర్ వెంకటన్న , కోచ్ ఉషన్, మేనేజర్ బుజ్జిబాబు, సీనియర్ క్రీడాకారుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608